

ఇస్రో 'క్రూ మాడ్యుల్ డ్రాప్ టెస్ట్' విజయవంతం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్ లో ఆదివారం భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో), ఇండియన్ ఏర్ ఫోర్స్, ఇండియన్ కోస్టాడ్, ఇండియన్ నేవీ దళాల వారు సంయుక్తంగా గగన్ యాన్ మిషన్ కు సంబంధించిన ముఖ్యమైన పరీక్షను నిర్వహించారు. ఇందులో భాగంగా భవిష్యత్తులో ప్రయోగించబోయే మానవ సహిత ప్రయోగాలకు ఉపయోగించే "క్రూ మోడ్యుల్" ను శ్రీహరికోట నుండి 35 కిలోమీటర్ల దూరంలో భూమి ఉపరితలం 3 కిలోమీటర్ల ఎత్తు నుండి డ్రాప్ టెస్ట్ చేశారు. (ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్) (ఐఏడీటీ) ప్రధానంగా ఈ పరీక్షలో వివిధ ఎలక్ట్రానిక్ పరికరాలు,పేరాచూట్ సమర్థత, పనితీరు వ్యోమాగాములను సురక్షితంగా తీసుకురావడానికి కావలసిన పరిస్థితులను పరీక్షించారు.అనంతరం సముద్రంలో పడిన "క్రూ మోడ్యుల్" ను నేవీ దళాల వారు సేకరించి చెన్నై పోర్టుకు తరలించారు.

నారాయణాద్రి-తిరుచానూరు రోడ్డు



తిరుపతి అభివృద్ధికి అడుగడుగునా..

టిటిడి బోర్డు సభ్యుని 'మోకాలడ్డు'



శెట్టిపల్లి రోడ్డు

- ఒత్తిడికి తలొగ్గుతున్న పాలకమండలి
- వైసిపి హయాంలోనూ ఇదే తంతు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిటిడి అంటే తిరుమల తిరుపతి దేవస్థానం. తిరుమలే దేవస్థానం కాదు తిరుపతి కూడా భాగస్వామ్యమే. తిరుపతి లేనిదే తిరుమలను చూడలేం. తిరుమల తిరుపతి ఎపుడూ కలిసే ఉంటాయి. తిరుపతికి వచ్చే ఏ భక్తుడైనా తిరుమలకు వెళ్లాలి. రోజుకు లక్షలాది మంది భక్తులు తిరుపతికి వస్తుంటారు. పోతుంటారు. ఈ నేపథ్యంలో అప్పట్లోనే తిరుపతిలో టిటిడి విద్య, వైద్యంతో పాటు మౌలిక వసతుల కల్పనలోనూ భాగస్వామ్యం కావాలని, టిటిడి బడ్జెట్‌లో 25శాతం ఖర్చు పెట్టాలనే నిర్ణయాన్ని ఎన్టీఆర్ హయాంలోనే చేశారు. అయితే ఆ తరువాత వచ్చిన పాలకమండళు ,, ప్రభుత్వాలు నీరుగారుస్తూ వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మరింత బాధ్యతారాహిత్యంగా తప్పుకుంటోంది. ముఖ్యంగా టిటిడి బోర్డులో కూటమిలో ఓ పార్టీకి చెందిన నాయకుడు (తిరుపతి లోకల్) బోర్డు సభ్యులు కావడంతో తిరుపతి అభివృద్ధికి అడుగడుగునా మోకాలడ్డుతూనే ఉన్నారు. దీన్ని అధిగమించి తిరుపతి అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వం, పాలకమండలి సైతం బోర్డు సభ్యుని ఒత్తిడికి తలొగ్గడం విమర్శలకు తావిస్తోంది.

> **తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కేవలం రూ.2కోట్ల 16 లక్షల రూపాయలు కేటాయించగలిగితే ఈ సమస్యలన్నింటికీ విముక్తి కలుగుతుంది. భక్తులకు ఉపయోగంలోకి వస్తాయి. కలెక్టర్ వెంకటేశ్వర్ ఇటీవల కాలంలో ఈ రోడ్ల సమస్యలపై స్పందిస్తూ భక్తులు వెళ్లే దారే కాబట్టి, టిటిడినే నిధులివ్వాలని ఈవో శ్యామలరావును కోరగా, బోర్డు నిర్ణయమని, తామేమీ చేయలేమని ఈవో చేతులెత్తేయడం గమనార్హం. గతంలో ప్రతిపక్షంలో ఉన్నా, ప్రస్తుతం అధికారంలో ఉన్నా ఆ బోర్డు సభ్యునికి తిరుపతి అభివృద్ధిని అడ్డుకోవడమే పని. అప్పట్లో గరుడవారధి, కలెక్టరేట్‌కు పద్మావతి నిలయాన్ని ఇవ్వడాన్ని కోర్టుకెళ్లిన విషయం విదితమే.**



తిరుపతి - కరకంబాడి రహదారి

'ఆ' బోర్డు సభ్యుడు అడ్డుకోవడంతో...

ఆ ఒకే ఒక్క బోర్డు సభ్యులు ఆక్షేపించడంతో తిరుపతి అభివృద్ధి పనికి ఆటంకం కలుగుతోంది. ఉదాహరణకు కొన్ని... నారాయణాద్రి – తిరుచానూరు ఫోర్‌లైన్ హైవే రెండేళ్ల క్రితం గత ప్రభుత్వంలో పూర్తయ్యింది. భక్తులు సహజంగా తిరుచానూరు దర్శించుకునే తిరుమల వెళుతుంటారు. తిరుచానూరు – రేణిగుంట రైల్వేస్టేషన్లలో దిగిన భక్తులకు ఈ దారే తిరుచానూరు వెళ్లడానికి ప్రధాన రహదారి. అప్పట్లో 2.25 కిలోమీటర్లు వేసిన రోడ్డుకు 13.29 కోట్లు ఖర్చుచేశారు. ఇందులోనే రెండున్నర కిలోమీటర్ల పొడవున విద్యుత్ పోల్స్, లైట్లు అమర్చారు. టిటిడి మూడు లక్షలు డిపాజిట్ చేస్తే ఈ లైట్లు వెలుగుతాయి. నెలకు లక్ష రూపాయలు కరెంట్ బిల్లు అవుతుంది. అది కూడా దేవస్థానమే భరించాల్సి ఉంది. తాము ఎందుకు భరించాలి, పంచాయతీనే కరెంట్ బిల్లు కట్టుకోవాలని ఆ బోర్డు సభ్యుడు మోకాలడ్డడంతో ప్రస్తుతం ఈ రహదారి అంధకారంలో ఉంది. ఈ రోడ్డును టిటిడి నిధులతో నిర్మాణం చేపట్టారు.

ఆర్టీవో కార్యాలయం నుంచి శెట్టిపల్లి వరకూ 2.90 కిలోమీటర్లు. 15.12 కోట్లు డబుల్‌లైన్ నిర్మాణానికి టిటిడి కేటాయించింది. దామినేడు, రేణిగుంట, శెట్టిపల్లి, కలెక్టరేట్‌కు వెళ్లే తెలుగుగంగ పైప్‌లైన్ ఈ రోడ్డు మధ్యలో ఉంది. ఈ పైప్‌లైన్‌ను పక్కన ఏర్పాటు చేసి, రోడ్డు నిర్మాణం చేపట్టాలి. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తెలుగుగంగ పైప్‌లైన్ పక్కకు మార్చాలంటే అదనంగా రూ.2 కోట్లు కావాలని కోరాడు. అయితే 'ఆ బోర్డు సభ్యుడే' ఇరిగేషన్ వాళ్లు చేసుకోవాల్సిన పని, టిటిడికి ఏం సంబంధం అంటూ అడ్డుపుల్లేశారు.

మంగళం– కరకంబాడి మెయిన్‌రోడ్డు. ఈ రోడ్డు ఎయిర్‌పోర్టు నుంచి వచ్చే వారూ తిరుమలకు వెళ్లడానికి సులువుగా ఉంటుంది. విఐపిల లెక్కలో ఈ రహదారి ఉంది. రూ.90 లక్షలు ఖర్చు చేసి కరకంబాడి వరకూ ఎలక్ట్రికల్ పనులు చేశారు. ఎస్‌పిడిసిఎల్‌కు 13 లక్షల రూపాయలను టిటిడి ఇవ్వగలిగితే ఈ రోడ్డు అంధకారం నుంచి బయట పడుతుంది. వర్చువల్ కమిటీ సైతం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. కార్పొరేషన్ చేసుకోవాల్సిన పని మనం ఎందుకు చేయాలంటూ ఇక్కడా మెలిక వేశారు. తిరుపతి కమిషనర్ మౌర్య మాత్రం తిమ్మినాయుడుపాళ్యం వరకే కార్పొరేషన్ పరిధని, కరకంబాడి వరకూ కాదని సమాధానమిచ్చారు.

క్రీడాహబ్‌గా తిరుపతి

- 30 ఎకరాల్లో క్రీడాసదుపాయాలు
- 'అమరావతి ఛాంపియన్‌షిప్' ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతి జోన్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, 30 ఎకరాల్లో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలను కల్పించబోతున్నామని క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకుని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ తారకరామా స్టేడియంలో నిర్వహించిన అమరావతి ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి పోటీలను క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సినీ హీరో నారా రోహిత్ ముఖ్య అతిధులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. తొలుత ఆర్చరీ కోర్టును సందర్శించి యారో విడిచిపెట్టడంతోపాటు రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం క్రీడారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని అన్నారు. అంతర్జాతీయ క్రీడారంగంలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు రాణిస్తున్నారంటే సీఎం చంద్రబాబు నాయుడే కారణమన్నారు. ఏపీలో సీఎం చంద్రబాబుతోనే క్రీడల అభివద్ధి సాధ్యమని, ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని అన్నారు. తిరుపతిలో క్రీడారంగాన్ని ప్రోత్సహించే దానికి 30 ఎకరాల కేటాయించామన్నారు. రానున్న రోజుల్లో తిరుపతి నగరం కూడా క్రీడాహబ్‌గా మారనుందన్నారు. రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీని స్థాపిస్తున్నామన్నారు. మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక మార్పులను తీసుకొస్తున్నారన్నారు.

శాప్ చరిత్రలోనే తొలిసారిగా

గతానికి భిన్నంగా శాప్ చరిత్రలోనే జాతీయ క్రీడాదినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా, క్రీడాకారులకు ప్రయోజనకరంగా నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు వివరించారు. అమరావతి ఛాంపియన్‌షిప్ పేరుతో జిల్లాస్థాయి, జోనల్ స్థాయి పోటీలను ముగించుకుని రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు మేజర్ ధ్యాన్చంద్ ను స్మరించుకుంటూ ఈనెల 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకల్లో సీఎం చంద్రబాబునాయుడు చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామనన్నారు.ప్రతి ఏటా ఇదే మాదిరిగా నేషనల్ స్పోర్ట్స్ డేను నిర్వహించేందుకు శాప్ బోర్డు నిర్ణయిందన్నారు.



అమరావతి ఛాంపియన్ పోటీలను ప్రారంభించిన మంత్రి

ప్రత్యేక ఆకర్షణగా నారా రోహిత్..

క్రీడలను ప్రోత్సహించడంలో నారా కుటుంబం ఎళ్లవేళలా ముందుంటుందని సినీ హీరో నారా రోహిత్ మరోసారి రుజువు చేశారు. రాష్ట్రస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల అభివద్ధికి నారా కుటుంబం కషి చేస్తుందని వివరించారు. దేశఖ్యాతిని పెంపొందించడంలో క్రీడాకారుల పాత్ర కీలకమన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని స్టేట్ లెవల్ అమరావతి ఛాంపియన్షిప్ కార్యక్రమం తిరుపతిలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఆర్చరీ ,వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్ ,అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హాకీ ,కబడ్డీ ,ఖోఖో, బ్యాడ్మింటన్ క్రీడలు నిర్వహించడం హర్షణీయమన్నారు. అనంతరం శాప్ ఎండీ పీఎస్.గిరీషా మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు 1300 మంది క్రీడాకారులు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్సింహ యాదవ్, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిగారు, హ్యాండ్ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ ఛైర్మన్ హరిప్రసాద్, తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికష్ణ, పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా బాబురెడ్డి, శాప్ డైరెక్టర్లు రమణారావు, రవీంద్రనాథ్, ఎండీ.రమేష్, పీబీవీఎస్ఎన్ బుచ్చిరాజు, కె.జగదీశ్వరి, సంతోష్ కుమార్, రజనీ పాల్గొన్నారు.

'బాలల నవలలు' ఆవిష్కరణ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్

స్థానిక తిరుపతి యశోద నగర్లోని వేమన విజ్ఞాన కేంద్రంలో బాల సాహితీవేత్తలు ఆర్.సి. కష్ణ స్వామి రాజు, పేట యుగంధర్ రచించిన బాలల నవలలను ప్రముఖ సాహితీవేత్తల సమక్షంలో ఆవిష్కరించారు. పేట యుగంధర్ రచించిన 'జాను అను నేను – నా స్నేహితురాళ్ళు' నవల, ఆర్.సి. కష్ణ స్వామి రాజు రచించిన ' మునికిష్టడి మాణిక్యం' అనే నవల ఇటీవల ప్రతిష్టాత్మక తానా అంతర్జాతీయ సాహిత్య సంస్థ అమెరికా వారు నిర్వహించిన తానా – మంచి పుస్తకం బాలల నవలల పోటీలో బహుమతి పొందాయి. ఈ పుస్తకాలను శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదా శివమూర్తి చేతులు మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు 'జాను అనే నేను నా స్నేహితురాళ్ళు' పుస్తకాన్ని సమీక్షిస్తూ సమకాలీన బాల సాహిత్యంలో సామాజిక స్పృహను, చదువు ప్రాముఖ్యతను ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో బోధన విశిష్టతను తెలియజేసే గొప్ప నవలగా అభివర్ణించారు. మునికిష్టడి మాణిక్యం నవలను డా. జి. లక్ష్మీ ప్రియ సమీక్షిస్తూ రచయిత పుత్తూరు శల్య వైద్య కట్టు ప్రాముఖ్యతతో పాటు స్థానిక జన జీవితాన్ని హాస్య భరితంగా పరిచయం చేశారని తెలియజేశారు. హాస్య చతురత కలిగిన రచయితల్లో కష్ణస్వామి రాజు మరో మునిమాణిక్యం నరసింహారావు స్థాయి గౌరవాన్ని పొందగలరని కొనియాడారు. ప్రముఖ సాహితీవేత్తలు జొన్న విత్తుల శ్రీ రామచంద్ర మూర్తి , ఆకుల మల్లేశ్వర రావు, డా. గంగిశెట్టి శివకుమార్, డా. వి.ఆర్.రాసాని, కొత్వాల అమరేంద్ర, మల్లారపు నాగార్జున,పల్లిపట్టు నాగరాజు, డా. యువశ్రీ, డా. స్వరాజ్య లక్ష్మి పాల్గొన్నారు.



తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి : ఎన్‌పిఆర్‌డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఉల్లంఘించి వికలాంగులను అన్యాయం చేసిందని, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలకు తరలి రావాలని జిల్లాలోని వికలాంగులందరికీ ఎన్‌పిఆర్‌డి పిలుపునిస్తోంది. శనివారం వేమన విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల జాతీయ హక్కుల వేదిక జిల్లా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు దేవానంద్, శ్రీనివాసులు మాట్లాడుతూ పెన్షన్లు ఇస్తున్న వారికి వైకల్యశాతం తగ్గించి, ప్రస్తుతం ఇస్తున్న 15వేల మొత్తాన్ని తగ్గించి ఆరువేలకు కుదించడం అన్యాయమన్నారు. ఇలా చేయడం వల్ల చాలా మందికి అన్యాయం జరిగిందన్నారు. డాక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి ఎక్కువమంది అర్హులు కాకుండా 'సదరం' సర్టిఫికెట్లు ఇచ్చేలా చేశారని విమర్శించారు. వికలాంగులందరికీ సెప్టెంబర్‌లో పెన్షన్లను యథావిధిగా అందించి, అనుమానంగా ఉన్న వారికి మాత్రమే రీ వెరిఫికేషన్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 25వేల కుటుంబాలు పెన్షన్ మార్పుతో అవస్థలు పడుతున్నారన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి, గురుప్రసాద్, సంపూర్ణ పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథాన్ని ప్రచారం చేయాలి

జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలో విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని తీసుకెళ్లి, సైన్స్ పట్ల అవగాహన కల్పించాలని మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేయాలని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత తీసుకోవాలని తీర్మానాలు చేశారు. గూడూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు ఆదివారం జరిగాయి. విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సైన్స్ ప్రచార సంస్థగా ఉండాలన్నారు. మూఢనమ్మకాలను పోగొట్టాలని, మతాల పేరుతో రాజకీయాలు చేస్తే అడ్డుకోవాలని అన్నారు. గ్రామాల్లో అందరూ చదువుకునేలా కృషి చేయాలన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య జరిగే యుద్ధంలో వేసుకునే అణుబాంబులు సైతం సైన్స్‌కు సంబంధించినవే అవడం బాధాకరమన్నారు. సైన్స్‌ను ప్రజల మంచికే ఉపయోగించాలి తప్ప, వినాశనానికి కాదన్నారు. మంచి సమాజం కోసం జనవిజ్ఞాన వేదిక కృషి చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక సమాజ శ్రేయస్సుకు పాటుపడుతూ అందరి మన్ననలు పొందుతోందన్నారు. తాను కూడా జెవివి కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. సభకు ముందు పట్టణవీధుల్లో ప్లాస్టిక్ తయారు చేసే ఫ్యాక్టరీలను మూసివేయాలని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, రామ మోహన్, సుమన్ రెడ్డి, ఇబ్రహీం, శర్మ ,అశోక్, తిరుపతి సూళ్లూరుపేట నాయుడుపేట అధ్యక్ష, కార్యదర్శులు, విద్యార్థులు జే వి వి సానుభూతిపరులు పాల్గొన్నారు.



రాజీవ్ నగర్ ఆక్రమణలపై...

రెవెన్యూ 'కొరడా'

- తెల్లారేసరికి కూల్చివేత
- బాధితులు లబోదిబో

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



రాజీవ్ నగర్‌లోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు కొరఢా జులిపించారు. ఆదివారం తెల్లారేసరికి అక్రమ కట్టడాలను కూల్చివేశారు. వివరాల్లోకి పోతే రాజీవ్ నగర్ ప్రక్షాళనలో భాగంగా మొదటి దశలో శ్రీకాళహస్తి–పిచ్చాటూరు రోడ్డుకిరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను రెవెన్యూ అధికారులు తొలగించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరిన్ని అక్రమాలను వెలికితీసేందుకు రెవెన్యూ అధికారులు పెద్ద ఎత్తున బందాలను ఏర్పాటు చేసి రాజీవ్ నగర్ మొత్తాన్ని జల్లెడ పట్టారు. అక్రమాల తేనే తుట్టును కదిలించారు. ఈ క్రమంలో రెండో దశ అక్రమణల తొలగింపులో భాగంగా ప్రజా, ప్రభుత్వ భవిష్యత్ అవసరాలకు దాచిన ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కొరడా జులిపించేందుకు సిద్ధమయ్యారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం 4 బందాలుగా ఏర్పడి సర్వే నెం.241, 372, 373, 414లలో ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ క్రమంలో పలు డాబా ఇళ్లను, పునాదులను, పశువుల పాకలను అధికారులు తొలగించారు. నాలుగు ప్రదేశాల్లో సుమారు 40కి పైగా కట్టడాలను అధికారుల బందం కూల్చివేసినట్లు సమాచారం. అక్రమ కట్టడాలను తొలగించే క్రమంలో బాదితుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. కూల్చివేతలను అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ప్రత్యేక బలగాలు వారిని తోసేసి ముందుకే సాగడం గమనార్హం. అక్రమ కట్టడాల్లో ఓ రెవెన్యూ ఉద్యోగి పశువుల పాక ఉండటం కొసమెరుపు.

పబ్లిక్ స్థలాలకు పట్టాలు!

రెవెన్యూ అధికారులు తొలగించిన అక్రమ కట్టడాలకు ప్రజా, ప్రభుత్వావసరాలకు ఉంచిన ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ అధికారులు పట్టాలెలా ఇచ్చారన్నది అతి పెద్ద ప్రశ్నగా మిగిలింది. సర్వే నెం.241, 372, 373, 414లలో ఉన్న నూరు అడుగుల రోడ్డు, పార్కులు, స్కూళ్ల నిర్మాణాలకు అధికారులు స్థలాలు కేటాయించారు. అయితే శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న భూమికి తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం వేదికగా పట్టాలివ్వడంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వంలో రెవెన్యూ అధికారులు చేసిన పాపాలకు నేడు అమాయకులు శిక్షను అనుభవిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

గంధం మణి, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి



ప్రక్షాళన పేరుతో రెవెన్యూ అధికారులు పేదల ఇల్లు కూల్చివేయడం దుర్మార్గమైన చర్య. పబ్లిక్ ప్రదేశాల్లో ఇంటి పట్టాలు మంజూరు చేసిన రెవెన్యూ అధికారులపై ముందుగా చర్యలు తీసుకోవాలి. ఆ తర్వాతే అక్రమ కట్టడాల జోలికి రావాలి.

రక్తదాన శిబిరం విజయవంతం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ప్రజలకు సేవలందిస్తున్న బ్రహ్మా కుమారీ సంస్థ రక్త దాన శిబిరాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష యూనిట్ల రక్తం సేకరించాలని నిర్ణయించి గొప్ప సేవా కార్యక్రమాన్ని చేపట్టిందని ఎస్వి యూనివర్సిటీ వీసీ డాక్టర్ అప్పారావు ప్రశంసించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. బ్రహ్మకుమారీ సంస్థ సామాజిక విభాగం ఆధ్వర్యంలో రాజయోగిణి ప్రకాశమణి దాదీ స్మృతిదినం పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. రక్తం అవసరమైన వారు ఎస్వీయూ హెల్త్‌కేర్ సెంటర్ డాక్టర్లను సంప్రదించాలన్నారు. స్విమ్స్ వైద్యులు డాక్టర్ సురేష్ రక్తదానం పట్ల అవగాహన కల్పించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కమాండెంట్ డికెఎస్ రాజు, ఎన్‌టిఆర్ బ్లడ్‌బ్యాంక్ తిరుపతి ఇన్‌ఛార్జి జోష్న పాల్గొన్నారు.



'స్త్రీ శక్తి'కి లబ్ధి రూ.2.50 కోట్లు

6.27 లక్షల మంది ప్రయాణం
బస్సులో 'డిజిటల్' ఆధార్‌కార్డులూ 'ఓకే'
'ప్రజాశక్తి'తో ఆర్టీసీ ఆర్‌ఎం జగదీష్



ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'ప్రభుత్వం చేపట్టిన స్త్రీశక్తి పథకానికి మంచి ఆదరణ లభిస్తుంది' అని ఆర్టీసీ తిరుపతి రీజినల్ మేనేజర్ జగదీష్ చెప్పారు. ఆగస్టు 15న సాయంత్రం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమయ్యింది. జిల్లాలో మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి అదేరోజు తిరుపతి బస్టాండ్‌లో ప్రారంభించారు. అప్పటి నుంచి ఈరోజు వరకూ దాదాపు 8 రోజుల్లో 6లక్షల 27వేల మంది ప్రయాణించారు. ఉచిత ప్రయాణం వల్ల 2కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది పొందినట్లు లెక్కలు చెబుతున్నాయి. బస్సుల్లో మహిళలు ఒరిజినల్ ఆధార్ కార్డులే కాకుండా, జిరాక్స్, డిజిటల్ ఆధార్ కార్డులూ చూపించవచ్చన్నారు. స్త్రీ శక్తి పథకం అమలు తీరుపై 'ప్రజాశక్తి' ఆర్ఎం జగదీష్‌తో మాట్లాడగా వారం రోజుల పాటు సంఖ్యా సమాచారం వివరాలను తెలియజేశారు.

ప్రజాశక్తి : స్త్రీ శక్తి పథకం అమలు ఎలా ఉంది?

ఆర్ఎం : పథకం అమలు అద్భుతంగా ఉంది. జిల్లాలో 2011 జనాభా లెక్కల కింద 8 లక్షల మంది మహిళలు ఉంటే ప్రస్తుతం 11 లక్షల మంది ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ వారం రోజుల్లో 6 లక్షల 27వేల మంది ఈ బస్సు ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు. 2.50 రూపాయల లబ్ది పొందారు. ప్రారంభం మొదటిరోజు 2,800 మంది ప్రయాణించారు. ఆగస్టు 23 శనివారం గరిష్టంగా 90వేల మంది ప్రయాణించారు.



ప్రజాశక్తి : ఎక్కువ ఏఏ ప్రాంతాల్లో రద్దీ ఉంటోంది?

ఆర్ఎం : ఈ పథకం ప్రారంభించిన తరువాత చిత్తూరు, కాణిపాకం, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల బస్సులు చాలకపోవడంతో రోడ్డుపై మరో బస్సు వచ్చేవరకూ ఉండి ఆర్టీసీ సేవలనే ఉపయోగించుకుంటున్నారు. కాణిపాకం,చిత్తూరు, శ్రీకాళహస్తి రూట్లలో త్వరలోనే బస్సుల సంఖ్యను పెంచాల్సి ఉంది.

ప్రజాశక్తి : బ్రహ్మోత్సవాల్లో ఆర్టీసీ ఏ విధంగా సేవలను అందించనుంది?

ఆర్ఎం : ఈసారి బ్రహ్మోత్సవాల్లో ఆర్టీసీ సేవలు అద్భుతంగా ఉంటాయి. ఇతర జిల్లాల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని రప్పిస్తున్నాం. ఘాట్‌రోడ్లలో చిన్నపాటి ప్రమాదం జరగకుండా బస్సుల నాణ్యతను చెక్ చేస్తున్నాం. మూడంచెల్లో చెకప్ చేశాం. డిపోలో మెకానికల్ క్రాస్ చెక్ చేశారు. ఆ తరువాత బస్సును తయారు చేసిన వారి నుంచి బ్రేకింగ్ వ్యవస్థ చూస్తున్నారు. టెక్నికల్ ఆఫీసర్లు తనిఖీ చేస్తున్నారు. డిప్యూటీ సిటిఎం బాలాజీ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయి. బ్రహ్మోత్సవాలకు 400 బస్సులను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో ఏసీ బస్సులూ ఉన్నాయి. గరుడసేవ రోజు రద్దీని దృష్టిలో ఉంచుకుని 24 గంటలూ ఆర్టీసీ సర్వీసులు ఉంటాయి. ఆ రోజు ఒక్కరోజే 3వేల ట్రిప్పులు తిరుగుతాయి. మిగతా రోజుల్లో 2,400 ట్రిప్పులు సాధారణంగా ఉంటాయి.

ప్రజాశక్తి : స్త్రీ శక్తి పథకం తిరుమలకు వర్తించదా?

ఆర్ఎం : అది ప్రభుత్వ నిర్ణయం. మేం చెప్పలేం. ఇటీవల సోషల్‌మీడియాలో తిరుమల బస్సుల్లోనూ మహిళలకు ఉచితం అని వార్తలు వచ్చాయి. ఇది నిజం కాదు. అధికారిక ప్రకటన లేకుండానే రాసిన వార్తలవి.

ప్రజాశక్తి : తిరుపతి బస్‌స్టేషన్‌లో ధరల నియంత్రణ లేదు కదా..?

ఆర్ఎం : తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర శ్రీనివాస ఏడుకొండల బస్‌స్టేషన్‌లో వ్యాపారులు అధిక ధరలకు అమ్ముతున్నారని భక్తుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. అయితే మాకు వచ్చిన ఫిర్యాదుల మేరకు తనిఖీ చేస్తున్నాం. కొన్నిచోట్ల వ్యాపారస్తులతో యాత్రికులు గొడవ పడుతున్నారు. అందరూ ఎంఆర్‌పి ధరలకే అమ్మేలా నిర్ణయం తీసుకోబోతున్నాం. అందుకోసం కమిటీని వేశాం. త్వరలోనే పరిష్కరిస్తాం.

సురవరం మృతి తీరని లోటు : అంజయ్య

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జీవితం చివరి వరకు కమ్యూనిజం శరణ్యమని నమ్మి విరోచితమైన పోరాటాలు నిర్వహించిన జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి మృతి యావత్ పీడిత ప్రజలకు తీరని లోటని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కమ్యూనిస్టు అంటే ఇలా ఉండాలి అని విద్యార్థి దశ నుండి జాతీయ నాయకత్వం వరకు ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగించి, మచ్చలేని నాయకుడని కొనియాడారు. ఆరోగ్యం సహకరించకున్నా, ఇటీవల జరిగిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలో పాల్గొని తన శక్తినంతా కూడగట్టుకుని పీడితుల విముక్తి కోసం అనర్గళంగా ఉపన్యసించిన ఆయన, రెండవ రోజు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారికి రిపబ్లికన్ ఆఫ్ ఇండియా ద్వారా శ్రద్ధాంజలి ఘటించారు.

కాస్మోస్ 2025లో ఎమరాల్డ్స్ విజయకేతనం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంటెంట్స్ కోయంబత్తూర్ వారు నిర్వహించిన కాస్మోస్2025 ఈవెంట్‌లో తిరుపతి ఎమరాల్డ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయభేరి మ్రోగించినట్లు కళాశాల డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్‌లు తెలిపారు. ఈ పోటీలలో బిజినెస్ ప్లాన్ విభాగంలో జశ్వంత్, శ్రీజ ప్రథమ స్థానం, దీపక్ చౌదరి, ఆశిష్ ద్వితీయ స్థానం పొందారన్నారు. బిజినెస్ క్విజ్ విభాగంలో జశ్వంత్ గౌరీ, పవన్ కుమార్ ప్రథమ స్థానం, యశ్వంత్, సాయి కౌశిక్ తృతీయ స్థానం రాగా పవర్ పాయింట్ విభాగంలో వైష్ణవి, చందన తృతీయస్థానం సాధించినట్లు ఉపసంచాలకులు మునిరత్నం తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ తమ సంస్థ నాణ్యతతో కూడిన విద్యాప్రమాణాలకు ఈ పలితాలు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాకల్టీ జాషువా భానుకిరణ్, కో ఆర్డినేటర్ గురవయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎస్సీలో శివకుమార్ ఉత్తమ ప్రతిభ



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ :రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ మెరిట్ జాబితాలో తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం, గోవిందప్ప నాయుడు కండ్రిగకు చెందిన అభ్యర్థి శివకుమార్ ఐదు ఉద్యోగాలకు అర్హత సాధించారు. ఎస్ జి టి లో 24 వరకు, ఎస్ఏ తెలుగులో 34, ఎస్ఏ సోషల్ 67వ ర్యాంకు, టీజీటీ సోషల్ లో 77వ ర్యాంకు, టీజీటీ తెలుగులో 310 వ ర్యాంకు సాధించారు. స్కూల్ అసిస్టెంట్(తెలుగు)లో జిల్లాలోని మొదటి ర్యాంకు సాధించారు. ఆయన 5 ర్యాంకులు సాధించడంతోపాటు టీజీటీలోనూ జోనల్ స్థాయిలో అత్యధిక మార్కులతో నాలుగవ ర్యాంకులో నిలిచారు. ఆయనను పలువురు బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి: ఎస్‌టీయు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఉపాధ్యాయ ఉద్యోగ పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని ఎస్టియు నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక బైరాగిపట్టెడలోని ఎస్టియు భవన్లో రాష్ట్రోపాధ్యాయ సంఘం, తిరుపతి జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు రమేష్ బాబు, కరారి మోహన్ రెడ్డి, గురు ప్రసాద్, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

నాన్ టీచింగ్ అసోసియేషన్ కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నాన్ టీచింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక యూత్ హాస్టల్లో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా విశ్వేశ్వరరెడ్డి, కార్యదర్శిగా మాధవనివాస్, గౌరవ అధ్యక్షులుగా నజీర్ అహ్మద్, మహిళా కార్యదర్శిగా శిరీష, కార్యనిర్వాహక కార్యదర్శిగా మునిశంకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా చరణ్, ప్రతాప్ గాంధీ, లక్ష్మీనారాయణ, మంజునాథ్, సంయుక్త కార్యదర్శులుగా ప్రసాద్, రాజశేఖర్ రెడ్డి, రాగ దీప్తి, మనోజ్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులుగా స్టేట్ జిజెఎల్ఏ ప్రెసిడెంట్ రవి, ఏపీజీఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణపతి, ఎన్నికల అబ్జర్వర్ జి జె ఎల్ ఏ తిరుపతి జిల్లా అధ్యక్షులు రాజనా వ్యవహరించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నాన్ టీచింగ్ మాజీ అధ్యక్షుడు మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో ముందుకు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:ప్రత్యేక ప్రతిభావంతులకుచేయూతనందిస్తే ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తారని శ్రీకాళహస్తి ఆర్డీఓ భానుప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు ఆదివారం 165 వ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఆర్డీవో హాజరయ్యారు. సంస్థ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. సంస్థ నిర్వాహకులు మునీర్ బాషా, గరికపాటి రమేష్, రాజేశ్వరావు, బాబా ఫరీద్, హరి,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాల టోర్నమెంట్‌కు ఎంపికలు

ప్రజాశక్తి - క్యాంపస్ : చెన్నారెడ్డి కాలనీ లిటిల్ స్టార్ స్కూల్‌లో ఆదివారం చిత్తూరు జిల్లా యోగాసనాలు టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్‌కి ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు విచ్చేశారు. లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ బి.రాజేష్ రాయల్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులందరూ రాష్ట్ర పోటీలలో పాల్గొని పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. అనంతపూర్ జిల్లా నుంచి మనోహర్ రెడ్డి, టెక్నికల్ బి.కేపీ, జిల్లా సెక్రెటరీ కే.రమణ, జాయింట్ సెక్రెటరీ మాధవి, ట్రెజరర్ రెడ్డి కుమార్, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ శ్రీధర్, అరవ దేవి, ఆదర్శ సతీష్, అనిత పాల్గొన్నారు. ఈ సెలక్షన్‌లో ఎంపికైన క్రీడాకారులు వచ్చే నెల ఆరు, ఏడు తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో నిర్వహించే 50 వ రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలం, చెంగంగుంటలో పుత్తూరు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ రకాల రక్త పరీక్షలు, బీపీ, కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కంటి పరీక్షల్లో 37 మంది రోగులను శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ శిబిరానికి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేటి రవిరాజా, అధ్యక్షుడు బి.బాబు, కార్యదర్శి రామ్మోహన్ వర్మ, ఉపాధ్యక్షుడు చంద్రబాబు, కోశాధికారి రమేశ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి -ఏర్పేడు :పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు లవ్ ఇన్ యాక్షన్ ట్రస్ట్ మరియు డేవిడ్ అండ్ లాయిస్ రీస్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం పిల్లలకు పంపిణీ చేశారు. వారు గత 20 సంవత్సరాలుగా, ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వారు పిల్లలకు మంచి అలవాట్లను, పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్య సంరక్షణ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

దాతల స్థలం దారాదత్తం.. దారుణం : భూమన



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: దాతలు టీటీడీకి కేటాయించిన స్థలాన్ని, వాణిజ్య అవసరాలు నిమిత్తం మరొకరికి కేటాయించడం దారుణమని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. పద్మావతిపురంలోని ఆయన నివాసంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపీ పాలనలో జూ పార్కు సమీపంలో అలిపిరికి సమీపాన నాలుగున్నర కిలోమీటర్ల దూరంలో కొంత టీటీడీ స్థలాన్ని ఏపీ టూరిజానికి కేటాయించితే, అన్యాయం చేశాం.. అక్రమాలు చేశాం.. పవిత్రతను పోగొట్టామంటూ దూషించిన కూటమి ప్రభుత్వ నాయకులు, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఇప్పుడు చేస్తున్నది ఏమిటని ప్రశ్నించారు. అలిపిరికి అత్యంత సమీపంలో వేలకోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని ఏపీ టూరిజంకు ఒబెరాయ్ హోటల్‌కు కేటాయించడం బాధాకరమన్నారు. వెంకటేశ్వర స్వామిపై భక్తితో ఇతరులు దానంగా ఇచ్చిన ఈనాం లాండ్ ను ఏపీ టూరిజానికి కేటాయిస్తూ అటు ప్రభుత్వం టిటిడి అంగీకరించడం శోచనీయమన్నారు. ఈ వ్యవహారంపై టిటిడి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీటీడీ ఛైర్మన్ తీరుపై మఠాధిపతులు ప్రశ్నించాలని కోరారు. ఈ సమావేశంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, వైసిపి నగర అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూమన వ్యాఖ్యలు సరికాదు: టీటీడీ

గత ప్రభుత్వ హయాంలో 2021 నవంబర్ 24న తేదిన స్వామి పాదాల చెంతన అలిపిరిలో వున్న పవిత్రమైన ఆ భూమిలో టూరిజం శాఖ 20 ఎకరాల స్థలాన్ని ఒబెరాయ్ హోటల్‌కు కేటాయించింది. ఈ విషయమై హిందూ సంఘాలు, స్వామీజీలు, భక్తులు, పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో 2024 నవంబర్ 18వ తేదీ జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలో ఆ భూమిని ఒబెరాయ్ హోటల్‌కు వెంకటేశ్వర టీటీడీకి కేటాయించాలని ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు నాయుడు ఈ ఏడాది మార్చి 21వ తేదిన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన సందర్భంగా సదరు భూమిని టీటీడీకి ఇవ్వడానికి అంగీకరిస్తూ, ఆ భూమికి బదులుగా రోడ్కు ఆవతల వైపు భూమిని కేటాయించాలని టూరిజం శాఖకు కోరడమైనది. ఈ క్రమంలో అలిపిరికి సమీపాన స్వామి పాదాల చెంత ఉన్న టూరిజం భూమిని టీటీడీకి, ఆదేవిధంగా రోడ్డుకు దక్షిణం వైపు ఉన్న టీటీడీ భూమిని టూరిజం శాఖకు బదలాయించేందుకు 2025 జూలై 22వ తేదిన జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదం తెలపడం జరిగింది. వాస్తవాలు ఇలా ఉండగా భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ అంశంపై మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సబబు కాదని టీటీడీ అధికారులు పేర్కొన్నారు.

15న లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి




ప్రజాశక్తి - తిరుపతి సిటీ : సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న జరిగే విజయవాడ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేద్దామని సీఐటీయూ నాయకులకు పిలుపునిచ్చారు. తిరుపతి యశోద నగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం పి.మునిరాజా అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు రూ.10 లక్షల పైబడిన నిర్మాణ సంస్థల నుండి, భవన యజమానుల నుండి ఒక శాతం సెస్సును వసూలు చేయబడుతుంది. అలా వసూలు చేసిన డబ్బులు భవన నిర్మాణ కార్మికుల కార్డులకు, రిజిస్ట్రేషన్ ఫీజులు కలిపి నేటికీ దాదాపు 3 వేల కోట్ల డబ్బులు ఉన్నాయని తెలియజేశారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలకు వీరి అకౌంట్ నుండి 400 కోట్లు మళ్ళించాయి. ఒకటిన్నర కోట్ల మందికి లేబర్ ఇన్సూరెన్సులు, 131 కోట్లు చంద్రన్న బీమా, చలివేంద్ర నిర్వహణకు 450 కోట్లు మొత్తం 913 కోట్ల రూపాయలను మళ్లించారని తెలిపారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా 450 కోట్లు వైయస్సార్ బీమా కోసం 380 కోట్లు మొత్తం ఎనిమిది వందల కోట్లను మళ్లించారని, అంతటితో ఆగకుండా సర్క్యులర్ 1214 జారీ చేసి క్లైమ్స్ నిలుపుదల చేశారని, కొత్త క్లైములను నిరాకరించారని తెలిపారు. బిజెపి ప్రభుత్వం, 29 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చేశారని, ఈ కోడ్లతో సంక్షేమ బోర్డు, కార్మికులు వేరు అయిపోయారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎన్ శ్రీనివాసులు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటామని కూటమి నాయకులు హామీ ఇచ్చారని,కానీ సంవత్సరం దాటిన పట్టించుకోవడం లేదన్నారు. కనుక సెప్టెంబర్ 15వ తేదీన జరిగే లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సమావేశంలో బి.శ్రీరాములు, నారాయణస్వామి, మోహిదీన్, రాజా, గోవిందస్వామి, వెంకటేష్, యేసయ్య, నరసింహులు, బాల గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఫిట్ ఇండియా సండే విత్ సైకిల్ ర్యాలీ



ప్రజాశక్తి - తిరుపతి సిటీ : జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఏఎస్‌పి రవి మనోహరచారి పర్యవేక్షణలో ఫిట్ ఇండియా సన్ డే విత్ సైకిల్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఫిట్ ఇండియా– ఫైట్ ఒబిసిటీ కార్యక్రమాన్ని పూర్ణకుంభం సర్కిల్ నుంచి చింతలచేను, పద్మావతి నగర్ సర్కిల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు రెండు కిలోమీటర్లు పోలీసు సిబ్బంది సైకిల్ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా ఏఎస్‌పి మాట్లాడుతూ సైకిల్ ర్యాలీ ఎంతో స్ఫూర్తితో చేసినటువంటి కార్యక్రమం అన్నారు. పోలీసులలో క్రమశిక్షణ ఉండాలని... ప్రతి రోజు కూడా ఈ వ్యాయామం చేయాలన్నారు. సమయ పాలన పాటించక ఆహారం తీసుకోవడం వల్లన పోలీసులలో ఎక్కువ శాతం ఒబిసిటి వస్తుందన్నారు. పోలీసులు ఎ సమయంలో ఎక్కడ ఉంటామో కూడా తెలియని పరిస్థితని, అందువల్లన ఆహారం సక్రమంగా తీసుకోకపోవడం వల్లనే ఒబిసిటీ సమస్య వస్తుందన్నారు. ఈ సమస్యను కొంత వరకు కంట్రోల్ చేయాలంటే సైకిలింగ్‌తో పాటు వ్యాయామం చాలా ముఖ్యమన్నారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ నాగభూషణం మాట్లాడుతూ ఇప్పుడు ఎక్కువ శాతం చిన్నవయస్సులోనే హార్ట్ ఎటాక్‌లు రావడం చాలా భాదకలిగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు భక్తవత్సలం, శ్రీలత, చంద్రశేఖర్, సి.ఐ.లు.ప్రకాష్,.శ్రీనివాసులు, చిన్నగోవిందు, ఆర్. ఐలు రమణారెడ్డి, హరికృష్ణ, రమణ, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన కూడళ్లలో మొబైల్ అంబ్రెల్లాస్ : ఎస్పీ హర్షవర్ధన్ రాజు



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో, తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఎండాకాలంలో, వర్షాకాలంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, తిరుపతి పట్టణ ప్రధాన కూడళ్లలో మొబైల్ అంబ్రేల్లాస్ (మొబైల్ గొడుగులు) ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని రద్దీని తగ్గించడంతో పాటు, ట్రాఫిక్ సిబ్బందికి మెరుగైన వాతావరణం కల్పించేందుకు సుమారు 20 ట్రాఫిక్ మొబైల్ అంబ్రేల్లాస్ లు ఏర్పాటు చేశారు. మొదటి దశలో తనపల్లి, ఆర్.సి. పురం జంక్షన్, వార్త క్రాస్, మాంగో మార్కెట్, గరుడ సర్కిల్ తదితర ప్రాంతాలలో ఈ మొబైల్ అంబ్రేల్లాస్‌ను ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ ఈ మొబైల్ అంబ్రల్లాస్ రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ లేని సమయంలో కూర్చోవడానికి, ఉపయోగపడుతుందన్నారు. వీటికి త్వరలో పబ్లిక్ అనౌన్సమెంట్ సిస్టమ్ కూడా అమర్చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు ఏ.సంజీవ్ కుమార్, భాస్కర్ నాయక్, సుబ్బరామిరెడ్డి, ఎస్సైలు బాలాజీ, విజయలక్ష్మి, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీలకు పొలిటికల్ రిజర్వేషన్లు కల్పించాలి : చింతా మోహన్



ప్రజాశక్తి - గూడూరు టౌన్ :దేశ జనాభాలో 50 శాతం ఉన్న ఓబీసీలకు పొలిటికల్ రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ డిమాండ్ చేశారు. ఎస్సీ ఉద్యోగుల సంఘం, ఎస్సీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ఆదివారం ఉదయం గూడూరు పట్టణానికి చేరుకుంది. టవర్ క్లాక్ కూడలిలో ఎస్సీ నాయకులు ఈ యాత్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత విభజన చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశంలో ఎస్సీల్లో 800 కులాలు ఉన్నాయని, ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 87 ఉప కులాలు ఉన్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయం దేశానికి మంచిది కాదన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చింది ఆర్డర్ కాదని, డైరెక్షన్ ఇచ్చిందని, దాన్ని అడ్డం వేసుకుని, దళితులను విభజించడం దుర్మార్గమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. దేశ జనాభాలో 50 శాతం ఉన్న ఓబీసీలకు పొలిటికల్ రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, ఆర్.పి. ఐ రాష్ట్ర అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాస్టర్ ఆఫ్ పబ్లిక్ పాలసీపై ప్రత్యేక సెషన్



ప్రజాశక్తి-ఏర్పేడు: ఏర్పేడు సమీపంలోని ఐఐటీని ప్రస్తుత పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ హేమాంగ్ జోషి (వడోదర, గుజరాత్) సందర్శించి మానవీయ శాస్త్రాలు, సామాజిక శాస్త్రాల విభాగం, నీతి బోద్, ది పాలసీ క్లబ్ ఆఫ్ ఐఐటి తిరుపతి సహకారంతో విద్యార్థులు, అధ్యాపకులతో "డీకోడింగ్ డెమోక్రసీ ఎ కన్వర్సేషన్ ఆన్ పాలసీ, పాలిటిక్స్ అండ్ గవర్నెన్స్" గురించి ప్రత్యేక సెషన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్యం, పాలన, ప్రజా విధానం యొక్క డైనమిక్స్‌పై లోతుగా మాట్లాడుతూ ఫిజియోథెరపీ, మానవ వనరుల నిర్వహణ మరియు విద్యార్థి నాయకత్వంలో గొప్ప నేపథ్యం కలిగిన మొదటిసారి రాజకీయ నాయకుడైన డాక్టర్ జోషి తన స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ పాలసీ విద్యార్థులకు అభిప్రాయాలను వ్యక్తపరిచే కథనాల కంటే ప్రత్యక్షంగా క్షేత్ర స్థాయిలో బహిర్గతం కావడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, చివరి వ్యక్తిపై విధానాల ప్రభావాన్ని అంచనా వేయాలని సూచించారు. ప్రేరణాత్మక ప్రసంగంలో, ఆయన హాజరైన వారిని కంఫర్ట్ జోన్‌లకు మించి అడుగు పెట్టాలని కోరారు. ఇంకా, 2047 నాటికి సాంస్కృతికంగా బలమైన భారతదేశం కోసం తన దార్శనికతను కూడా ఆయన పంచుకున్నారు, అంతర్–విభాగ సమన్వయాన్ని ప్రోత్సహించారు మరియు పర్యావరణ ఆందోళనలు మరియు విపత్తు నిర్వహణను ప్రస్తావించారు, విద్యార్థులను వ్యవస్థాగత మార్పును నడిపించడానికి ప్రేరేపించారు.ఈ సెషన్‌కి ఐఐటి ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్. శశిధర్ గుమ్మా మోడరేట్ చేశారు.

మైనారిటీ విభాగం వైసీపికి అదనపు బలం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: మైనార్టీ విభాగం వైసీపీకి అదనపు బలమని, వైసీపీ రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్, తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి పేర్కొన్నారు. అభినయ్ రెడ్డి చేతుల మీదుగా వైసీపీ ముస్లిం మైనారిటీ విభాగం నగర నూతన కార్యవర్గ నియామక ఆదివారం జరిగింది. నగర మైనారిటీ విభాగం అధ్యక్షులు ఛోటాభాయ్ మహ్మద్ ఖాసిమ్ నేతృత్వంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి నియామక పత్రాలను భూమన అభినయ్, ముస్లిం నేతల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముస్లింలకు మేలుచేసిన ఘనత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైయస్ జగన్ మోహన్ రెడ్డిదేనన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అభినందనలు తెలియచేస్తూ, పార్టీలో కష్టపడి పనిచేసే వాళ్ళకి గుర్తింపు ఉంటుందని, మీద్వారానే పార్టీ కార్యక్రమాలు చేపట్టబోతున్నాము, మీద్వారానే ప్రభుత్వాన్ని ప్రశించబోతున్నాము, మీరందరూ నేరుగా పార్టీతో అనుసంధానం అవ్వాలి ప్రతి ఒక్కరూ లీడర్‌గా ఎదగాలని పిలుపునిచ్చా రు. పార్టీ విధివిధానాలను పాటిస్తూ, పార్టీ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్య తనిస్తూ చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు మల్లం రవిచంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు షఫీ ఖాద్రి, ఇమాం సాహెబ్, ఇమ్రాన్ బాషా, ఖాదర్ బాషా, గాఫుర్, ఫరీద్, సలీం, షర్మిల, మౌల, ముద్దసిర్, సులేమాన్, ఛాన్ బాషా, బబ్లూ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION): TIRUPATI
O.E.P.No.27/2019, O.S.No. 437/2013

K.Yoganandha ...D.Hr/Plaintiff
V/s
P.Revathi ...J.Dr/Defendant

SALE NOTICE:

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై కనిన ఇ.పి. నందు డిక్రీ హోల్డర్‌కు రావలసిన డబ్బు వసూలు నిమిత్తం జడ్జిమెంటు డెటార్ యొక్క క్రింద కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాడు. వేలంలో పాల్గొనదలచినవారు 11.09.2025వ తేదీన పై తెలిపిన కోర్టు నందు ఉ॥ 10.30 గం॥లకు హాజరై వేలం షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

SCHEDULE: **Item No. 1:** Chittoor District, Sri Balaji Registration District, Tirupati, Renigunta Sub-Dist., Tirupati Urban Mandal, No. 8, Mangalam Group, No. 23, Settipalli Village Accounts, Paimashi No. 1/4, Survey No. 387/4, Paimashi No. 1/7, Survey No. 387/7, Paimashi No. 1/13, Survey No. 387/13, Paimashi No. 1/14, Survey No. 387/14, Paimashi No. 1/2, Survey No. 387/2 and Paimashi No. 1/9, Survey No. 387/9, in which laid plots, Plot No. A12 vacant site, bounded on **East:** Plot No. A 13, **West:** Plot No. A11, **South:** Annacheruvu Channel and **North:** 30 Feet width Road. Within the aforesaid boundaries, site measuring East to West 35 Feet or 10.675 Meters and North to South 24 Feet or 7.320 Meters. (840 Sq. Feet or 93.33 Sq. Yards).
Decree Holder value is Rs. 2,00,000-00,
Field Asst. Value is Rs.5,00,000-00
Market Value as per the Sub-Registrar, Officer, Renigunta is Rs. 4,66,650-00
E.C. from 01-01-1995 to 03-09-2024, reflects, a Gift Settlement Deed, Sale deed stands in the name of the J.Dr. till the date of attachment.

(BY ORDER OF THE HON'BLE COURT)
Y.K.V. ARJUNA REDDY
N.RAVINDRA
Advocates, Tirupati
Cell: 96663 23451, 90108 25419.

స్మార్ట్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - వాకాడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల శాఖ రేషన్ కార్డును స్మార్ట్ కార్డులుగా ఆధునీకరించిన12259 కార్డులను తహసిల్దార్ కార్యాలయానికి చేర్చడం జరిగిందని వాకాడు డిప్యూటీ తహశీల్దార్ రఫీ సయ్యద్ తెలిపారు. ఆ స్మార్ట్ కార్డులను సోమవారం సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE:: PUTTUR
O.S.No.335/2024

Between:
A.K.Pavan Kumar ...Plaintiff
And:
P. Gopi ...Defendant

SUMMONS TO THE DEFENDANT

To
P.Gopi, S/o. Late P.Krishna Reddy, Hindu, aged about 46 years, Business, residing at D.No.7-63, K.K.R.K. Puram Village, Ramakrishnapuram. Post, Puttur Mandal, Tirupathi District.

Please take notice that the above suit filed against you, for recovery of pronote debt by the Plaintiff, same is posted to 17.09.2025 for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M. on 17.09.2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided ex-parte.

Sri.N.NADHAMUNI, L.L.M.,
Advocate for the Plaintiff
Puttur

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION) CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE :: PUTTUR
I.A.No.816/2024
O.S.No.335/2024

Between:
A.K.Pavan Kumar ...Plaintiff
And:
P. Gopi ...Defendant

SUMMONS TO THE DEFENDANT



To
P.Gopi, S/o. Late P.Krishna Reddy, Hindu, aged about 46 years, Business, residing at D.No.7-63, K.K.R.K. Puram Village, Ramakrishnapuram Post, Puttur Mandal, Tirupathi District.

Please take notice that the above suit filed against you, for recovery of pronote debt by the Plaintiff, same is posted to 17.09.2025 for your appearance. If you have got any objections you may appear before the above said Court at 10.30 A.M. on 17.09.2025, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided ex-parte.

Sri.N.NADHAMUNI, L.L.M.,
Advocate for the Plaintiff
Puttur

క్రైం న్యూస్

కారును ఢీకొన్న స్కూటర్.. దంపతులకు గాయాలు

కారు ఢీకొని దెబ్బతిన్న బైక్, గాయాల పాలైన వేణుగోపాల్, అలేఖ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాల పేట బైపాస్, కదిరిమంగళం వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వ్యక్తిగత పనుల నిమిత్తం తిరుపతి నుంచి వడమాల పేటకు, ఆది ఆంధ్రవాడకు చెందిన వేణుగోపాల్ (45) అలేఖ్య (35) దంపతులు ద్విచక్ర వాహనంలో తిరిగి వెళ్తుండగా తిరుపతి వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. వారికి ప్రాణాపాయం తప్పి, తీవ్ర గాయాలపాలయ్యారు. వారిని హైవే అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఇరువురికి కాళ్లు, చేతులు విరిగినట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తరచూ మోటార్ సైకిల్ చోరీకి పాల్పడుతున్న దొంగను అదుపులోకి తీసుకొని అతడినుంచి 53 ద్విచక్రవాహనాలకు స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో ఆదివారం అయిన విలేకర్లతో మాట్లాడుతూ తిరుచానూరుకు చెందిన చంద్రశేఖర్ (39) జల్సాల కోసం చోరీలకు అలవాటు పడ్డాడని తెలిపారు. పలు ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసేవాడన్నారు. దీనిపై పోలీసులు నిఘా ఉంచారన్నారు. ఆదివారం రేణిగుంట చంద్రగిరి బైపాస్ రోడ్‌లో వార్త క్రాస్ జంక్షన్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనం నుంచి పోలీసులు చూసి పారిపోవడం గమనించారన్నారు. అతని వెంబడించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో అతను ద్విచక్ర వాహనాలకు చోరీకి పాల్పడే నిందితుడిగా అంగీకరించాడు. అతని వద్ద నుంచి 53 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నా మని, అతనిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించమని వెల్లడించారు. నిందితుడు అరెస్టు సొత్తు స్వాధీనానికి సహకరించిన పోలీస్ అధికారులు సిబ్బందినా ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సీఐ సునీల్ కుమార్, ఎస్.ఐలు జగన్నాథ రెడ్డి, అరుణ, టీ. సాయినాథ్ చౌదరి, క్రైమ్ సిబ్బంది వి ఎల్ ఎన్ ప్రసాద్, ప్రభాకర్, ప్రసాద్, షఫీ, రామచంద్రారెడ్డి, రాజు పాల్గొన్నారు.

డ్రోన్ కెమెరాకి చిక్కిన... కోడిపందెం రాయుళ్లు



ప్రజాశక్తి-ఏర్పేడు: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో రేణుగుంట సబ్ డివిజన్‌లో జంగాలపల్లి, మద్దిలేడు, దుర్గిపేరి, శివగిరి కాలనీ, కాట్ర కాయలగుంట, జంగాలపల్లి ఎస్టీ కాలనీలలో స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బందితో డ్రోన్ కెమెరాలతో బీట్ నిర్వహించగా చిందేపల్లి ఎస్టీ కాలనీలోని పొలాలలో గుంపుగా చేరి కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు డ్రోన్ కెమెరా గుర్తించడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ తిరుపతి నుండి స్పెషల్ పార్టీ టీం, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ డ్రోన్ కెమెరాల ఇంచార్జి వినోద్ కుమార్ పర్యవేక్షణలో 10 మంది పోలీసు సిబ్బంది కోడిపందాలను నిర్వహిస్తున్న వారిపై దాడులు చేశారు. దీంతో పోలీసు సిబ్బందిని చూసిన కోడి పందాలు ఆడేవారు, కోడి పందాల నిర్వహకులు పోలాలలోకి పరుగుపెట్టారు. పోలీసు సిబ్బంది కోడి పందాలు ఆడేవారిని, నిర్వహుకులను, పరుగు పెట్టిన వారిని 25 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి నుండి 11 కోడి పుంజులను, 61,116 రూపాయలు నగదు, 29 సెల్ ఫోన్స్, 30 బైక్స్, 12 కోడికత్తులను స్వాధినం చేసుకోవడం జరిగింది. వీరందరిని ఏర్పేడు పోలీసు స్టేషనుకు తంలించి కేసు నమోదు చేయడం జరిగింది. మిగిలిన వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు. తిరుపతి జిల్లాలో కోడి పందాలు ఎక్కడ నిర్వహించిన, కోడి పందాలు ఆడిన అలాంటి వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటామని పోలీసు వారు హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, పేకాటలు నిర్వహించిన, కోడి పందాలు నిర్వహించిన అలాంటి వాటిపై ఉపేక్షించేది లేదన్నారు. అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిస్తే 80999 99977 నంబరుకు తెలియచేయాలని పోలీసులు కోరారు.

వెదురుపట్టు గ్రామంలో..



ప్రజాశక్తి -దొరవారి సత్రం: కోడి పందేల స్థావారాలపై పోలీస్ లు దాడి చేసిన ఘట న మండల పరిధి లోని వెదురుపట్టు గ్రామంలో చోటుచేసుకొంది. పోలీస్‌ల వివరాలు మేరకు, జిల్లా ఎస్పీ, నాయిడుపేట డీఎస్పీ, సీఐ ఆదేశాలు మేరకు, డ్రోన్ కెమెరా సహాయంతో, వేదురుపట్టు గ్రామంలో, కోడి పందేలు నిర్వహిస్తున్న, 11 మంది వ్యక్తులు, 4 కోళ్లు, 8 మోటార్ సైకిళ్లు, 20,100 రూపాయలు నగదును సీజ్ చేసినట్లు, ఎసై.అజయ్ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

ఆటో, స్కూటర్ ఢీ.. ఇద్దరికి గాయాలు



ప్రజాశక్తి - రామచంద్రపురం : మండలంలోని ఆర్‌సి పురం – తిరుపతి రోడ్డు, వేలా యుధం నగర్ వద్ద ఆదివారం ఆటో స్కూటర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే పాపా నాయుడు పేటకు చెందిన మోహన్, శ్యామ్‌లు ద్విచక్ర వాహనంలో రామచంద్రాపురం నుండి తిరుపతి వైపు వెళుతుండగా, రామచంద్రాపురం నుండి వేలాయుధ నగర్‌కు ముందు వెళ్తున్న ఆటో డ్రైవర్ కుమార్ స్వామి ఆటోను ఎలాంటి హెచ్చరిక ఇవ్వకుండా రోడ్డుకు కుడి వైపుకు తిప్పడంతో ఆటోను స్కూటీ ఢీకొనింది. క్షతగాత్రులను 108 వాహ నంలో చికిత్స నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఆర్సీపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. బాధితులు ఫిర్యాదు చేస్తే కేసు దర్యాప్తు చేస్తామని తెలిపారు.